స్పందించే మనసున్న కవి గుండె ఎంతో వేదనతో విలవిల్లాడినా – చిగురించి వచ్చే గీతం 'ఆహా! ఎంత బావుందీ' అని అనుకునేలా చేస్తుంది... ఆ మధుర గీతాలను విని ఆనందించి. పరవశించిపోతాం మనం... మానవమాత్రులం...!

'ప్రకృతి' ఎంతో సహజంగా ఇంకా అందమైన, సజీవమైన, కిలకారింపుల్లాంటి గీతాలను అందించింది... ఇంకా అందిస్తూనే వుంది... ఆ గీతాల... గంధర్వ గీతాల గాయకులెవరూ?

అడవుల్లో హరితహరిత వృక్షాల అంచుల్లో, ఆకుల చాటున దాగివుండి పసందుగా గానం చేసే పక్షులూ...! పొదలమాటున, రాళ్ళ చాటున దాగి – పరుగెత్తి మాయమైపోయే రకరకాల జంతువులూనూ..!

# యస్!... కమాన్...!! షూట్ అజ్...!!!

**శికారి కథ**

**మహారాష్ట్రలోని నాటి మాహోర్ సంస్థానానికి వారసుడు రాజేమధుకర్ దేశ్‌ముఖ్ తన 88వ ఏట చెబుతున్న అనుభవాలు యివి. వాటిని జె.పి. వైద్య పొందికగా కూర్చి, దానికో చిత్రాన్ని సమకూర్చి నవ్య పాఠకులకు అందిస్తున్నారు.**



అవి గానం చేస్తుంటే – పార్శ్వ సంగీతం అందించేవాళ్ళు ఎవరు? మనకు కళ్ళకు కన్పించని గాలి...! తలలూపుతూ అందంగా నవ్వే ఆకులూ, పూలూ, రెమ్మలూ...! అడవిలో ఎన్నో అందాలు...!!

మన 'భారతదేశం' అందమైన అడవులకు పుట్టినిల్లు...

దట్టమైన కీకారణ్యాలూ... రమ్యమైన చిట్టడవులూ...

ఒకప్పటి అందమైన 'స్టైలిష్ హెయిర్‌స్టైల్' – గతిలేక 'టెన్షన్'తో 'బోడి గుండు'లా మారిపోతున్నది... అలనాటి అందాలు నేడు బీడు భూములయ్యాయి.

500 పైగా రకరకాల జంతుజాతులూ, 2100కి పైగా రకరకాల, రంగు రంగుల అందమైన పక్షులూ, 250కి పైగా సరీసృపాలూ, 30,000 పైగా దశదిశలా వ్యాపించిన పురుగులూ, క్రిమికీటకాదులూ – 2500కు పైగా రకరకాల చేపలూ, సముద్ర జీవాలూ వున్న ... వెలకట్టలేని సంపద... నేడు మెల్లమెల్లగా అంతరించిపోతున్నది.

66కు పైగా క్షీరదాల జాతులూ, 38 విహంగాల జాతులూ, 18 పైగా సరీసృపాల రకాలూ, 3 రకాల మొసళ్ళ జాతులూ జాడలేకుండా అంతరించిపోయాయి నేడు... కంప్యూటర్ యుగంలో జీవిస్తున్న మహానుభావులం మనం...! రకరకాల పారిశ్రామికీకరణాల ద్వారా, సిమెంటు కాంక్రీటుల నగరీకరణం, లాంటి ప్రక్రియల వల్ల వాతావరణ సమతుల్యం 'గాడి' తప్పేట్టు చేశాం మనం...!!

అందుకే అలనాటి అందాలు కేవలం 'మ్యూజియం'లోనే గాజు బీరువాల చాటున దాగుండిపోయాయి... అడవులు అంతరించిపోయాయి... అడవి జంతువులు రోడ్డున పడ్డాయి – అడవిలో దారితప్పాయా?

పూర్వం ఋషులు, మునులూ – సుదీర్ఘ తపస్సులు చేసి – పుంఖానుపుంఖాలుగా దేవుళ్ళ దగ్గర్నించి 'వరాలు' పొందిన దునియా కాదు 'నేటి జమానా' ..! కణ్వుల వారి ఆశ్రమంలో – ఆ అందమైన పర్ణకుటీరాల్లో జింకలూ, నెమళ్ళూ రకరకాల పక్షుల కిలకిలరావాలతో 'ఎవ్రీ డే ఈజ్ ఎ పిక్నిక్ డే' అనేలా వుండేది కావచ్చు ... ఆ విశేషాలు చెప్పడానికి శకుంతలా లేదు...! దుష్యంతులవారూ లేరు...! మరీ 'దర్దీ దిల్' వాళ్ళుంటే 'కాళిదాసు' రచనలు వెతుక్కోవాలి...! 'టిప్పణీం లిఖిత్వా సవ్యేన పఠేః'...!

పూర్వం 'ఆశ్రమాల్లో' కూడా వన్యప్రాణుల గురించి – స్పష్టమైన, నిర్దిష్టమైన నీతి నియమాలను ఆచరించేవారు.. మన పురాణ గాథల్లో, మన ముక్కోటి దేవీదేవతలు కూడా రకరకాల 'వన్య పశు పక్ష్యాదులనే' తమ వాహనాలుగా ఎన్నుకున్నారు కదా...! అయితే

– ఆరోజుల్లో 'ఆ' వాహనాల నిర్వహణ, పోషణ బావుండేది కాబట్టి 'రిపేర్లూ – వర్క్‌షాప్'లూ అవసరం వచ్చేది కాదేమో... నేడు మనం పొద్దున్నే బండి కొంటే సాయంత్రానికల్లా రిపేరు కెళ్ళాల్సిందే కదా! పైగా మన ముక్కోటి దేవతల్లో ఏ ఒక్క దేవులుంగారి 'వాహనం' పార్కింగ్ చేద్దామన్నా వీలులేని పరిస్థితులను కల్పించిన మహానుభావులం, మహామేధావులం మనం...!

అందువల్లే – అలనాటి కీకారణ్యాల్లో హాయిగా తిరిగిన వన్య జాతులు వేగంగా అంతరించిపోతున్నాయి...

అలనాడు పర్యావరణ సమతుల్యతకోసం వేట అంతో ఇంతో అవసరమైనా నేడు కేవలం వ్యాపారం కోసం సాగే దొంగచాటు వేటల వల్ల రైనో, ఏనుగు, కస్తూరి మృగం లాంటివి అక్షరాలా తల్లడిల్లిపోతున్నాయి.

'రాయల్ బెంగాల్ పులి'... 'ఇండియన్ హంటింగ్ చీతా'... 'ఆసియాటిక్ సింహాలు'... కాశ్మీర్‌లోని హంగుల్ జింకలూ, స్వాంప్ డియర్స్... బ్లాక్ బక్ – జింకలు... గులాబి తలల బాతులూ... గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ – బట్టమేకలు, గంగానది ప్రాంతపు మొసళ్ళు... ఇవన్నీ మెల్లమెల్లగా అంతరించే మార్గంలో వున్నాయి.

అలనాడు పర్యావరణ సమతుల్యతకోసం వేట అంతో ఇంతో అవసరమైనా నేడు కేవలం వ్యాపారం కోసం సాగే దొంగచాటు వేటల వల్ల రైనో, ఏనుగు, కస్తూరి మృగం లాంటివి అక్షరాలా తల్లడిల్లిపోతున్నాయి.

వాటికోసం ఇప్పుడు పరిరక్షిత అరణ్య ప్రాంతాలు ఏర్పడుతున్నాయి. వాటికి స్వాగతం!

ఆరోజుల్లో భరత ఖండం అంతా సంస్థానాలతో నిండి వుండేది... వాళ్ళ సంస్థానాల్లోనూ 'వేటకోసం ఫలానా ప్రాంతం' అంటూ కచ్చితంగా అమలు చేసి పాటించే రాజులూ వుండేవారు... తర్వాతి రోజుల్లో అవి 'పరిరక్షిత రాష్ట్రీయ ఉద్యానవనాలూ – వన్య జంతువుల ఆశ్రిత స్థలాలూ' అయిపోయాయి. మనదేశంలోని మొట్టమొదటి అభయారణ్యం 'వేదాంతంగల్ బర్డ్స్ సాంక్చురీ' తమిళనాడులో వుంది. మొట్టమొదటి రాష్ట్రీయ వన్యజంతువుల అభయారణ్యం ఉత్తరప్రదేశ్‌లోని 'హేలీ నేషనల్ పార్క్' (1936)...! తర్వాత దాన్నే 'రామ్‌గంగా నేషనల్ పార్క్' అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిచెందిన మేటి షికారీ 'జిమ్ కార్బెట్' పేర్న ప్రస్తుతం దాన్నే 'కార్బెట్ నేషనల్ పార్క్'గా మార్చారు...!

మా మాహోర్ అడవి మాకు అలనాటి అందమైన వేటస్థలి...! పులులూ, చిరుతలూ, ఎలుగుబంట్లూ, దుప్పులూ, రకరకాల జింకలూ, కుందేళ్ళూ, వందలకొద్ది రకరకాల పక్షులతో అడవి అంతా 'సందడే సందడి'గా వుండేది. అడవి అంటే విపరీతమైన ఆకర్షణ వుండేది...!

మాలాంటి 'షికారీ'లు... ఢాం! అని తుపాకీ పేల్చి ఏదో షికార్ చేస్తున్నంతసేపు – 'శ్మశాన శాంతత'...! ఆ తర్వాత మళ్ళీ సందడి మొదలైపోయేది... 'షికారి లేడురోయ్' అని జంతువులూ, పక్షులు సందడి మళ్ళీ మొదలుపెట్టేవి.

పక్షుల వేటలో 'హరియల్' అన్న పక్షికి ఎంతో ప్రాముఖ్యత వుండేది... అడవుల్లో రకరకాల పక్షులుంటాయి...!

నెమళ్ళు, అడవి కోళ్ళ దగ్గర్నుంచి రకరకాల అడవి బాతులూ, కముజులూ, బురకలూ, గువ్వలూ దాకా ఎన్నెన్నో...!

చిన్నప్పుడు ఎయిర్‌గన్ చేతికి రాగానే కేవలం నిషాన్ బాజీ (గురి)కోసం మా హవేలీ వెనక వున్న తోటలో తిరిగేవాడిని... రకరకాల పిచ్చుకలు భుర్ర్..ర్ర్... భుర్ర్.... ర్ర్ అంటూ ఈ కొమ్మనుంచి ఆ కొమ్మకూ.. ఈ ఆకు చాటు నుంచి ఆ ఆకు చాటుకూ ఎగిరి 'కమాన్ ... రా...! రావయ్యా...!' అన్నట్టు సవాల్ విసిరేవి...

'ఛర్రాలు'... వాటి సవాళ్ళను ఆరామ్‌తో స్వీకరించేవి!

పక్షుల షికార్‌కోసం – ఎయిర్‌గన్‌లోని ఛర్రాలు సరిపోయేవి...!

ఆరోజుల్లో భర్మార్ అనే తుపాకులు పుష్కలంగా దొరికేవి... 10-15 రూపాయలకు స్క్రాప్‌లో కొని – రిపేరు చేయించుకునేవాళ్ళు షికారీ ప్రియులు...

పిప్పల్‌పాన్, బంసీరాజా ఇలాంటి రసికత నిండిన రొమాంటిక్ పేర్లున్న

హెల్త్ కార్నర్

# అధిక బరువు చికిత్స : బేరియాట్రిక్ ఫిజిషియన్



డా॥ వి. రవీంద్రనాథ్ రెడ్డి, M.B.B.S., F.R.S.H.
Member-American Soceity of Bariatric Physicians

ఇంతవరకు డయాబెటిస్‌ను కంట్రోల్ చేసేందుకు మందుబిళ్ళలు, ఇన్సులిన్ ఇంజక్షన్‌లు వాడేవారు. అయితే మెడికల్ టెక్నాలజీ శరవేగంతో అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో రోజూ ఇన్సులిన్ ఇంజక్షన్ పొడుచుకోవాల్సిన అవసరం లేకుండా ఇన్సులిన్ పంప్‌లు వాడుకలోకి వచ్చాయి. కొద్దిరోజుల్లో ఇన్సులిన్ స్ప్రే, ఇన్సులిన్ టాబ్లెట్స్ కూడా రాబోతున్నాయి.

25 సంవత్సరాలక్రితం కేవలం ఫిజిషియన్ ఒక్కడే నరాలకు సంబంధించిన జబ్బులు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులను చికిత్స చేసేవారు. ఇపుడు అవన్నీ స్పెషాలిటీలుగా వారి న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ స్పెషలిస్టులుగా పరిణితి చెందారు.

ఈ రకంగావైద్యరంగంలో ఒక్కోభాగం స్పెషాలిటీగా మారుతున్నట్లే అధికబరువు చికిత్స కూడా ఒక స్పెషాలిటీగా మారింది. దీనినే **"బేరియాట్రిక్ మెడిసిన్"** అంటారు. ఇందులో స్పెషలైజ్ చేసిన డాక్టర్లను అనుభవం గడించిన డాక్టర్లను **"బేరియాట్రిక్ ఫిజిషియన్"** అంటారు. ఈ రకంగా అనుభవం గడించిన స్పెషలిస్ట్ డాక్టర్లకు మనిషి శరీరం యొక్క ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, న్యూట్రీషన్ లతో బాటు మానవశరీరం, దానికి వచ్చే జబ్బుల గురించి తెలియడమే కాకుండా అధికబరువు ఎలా వస్తుంది, దానికి గల కారణాలు ఏమిటి ? అన్న అవగాహన క్షుణ్ణంగా ఉంటుంది.

అంతేగాక అధికబరువు వల్ల వచ్చే హై బ్లడ్‌ప్రెషర్, డయాబెటిస్, హార్ట్ అటాక్ మరియు కీళ్ళనొప్పుల గురించి పూర్తి అవగాహన వీరికి ఉండడమే కాకుండా, తమ పేషంట్ల బరువు తగ్గించేటపుడు వారికి ఉన్న కాంప్లికేషన్స్‌ను ఎలా కంట్రోల్ చేయాలన్న పరిజ్ఞానం ఉండడం వల్ల, బేరియాట్రిక్ ఫిజిషియన్స్ చేసే ట్రీట్‌మెంట్స్ ద్వారా బరువు తగ్గిన పక్షంలో మున్ముందు ఏ రకమైన కాంప్లికేషన్స్ లేదా సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా బరువు తగ్గుతారు.


ప్రతి ఒరిజినల్ సర్టిఫికేట్‌కు పది డూప్లికేట్ కాపీలున్నట్లుగా, కొన్ని బ్యూటీక్లినిక్స్‌లో నాన్‌మెడికల్ లేదా పారామెడికల్ ట్రీట్‌మెంట్స్ ద్వారా బరువు తగ్గిస్తామని చెబుతుంటారు. వైద్య శాస్త్రంలో ఒకభాగం అయిన అధికబరువు చికిత్సా విధానం గురించి ఏరకమైన క్వాలిఫికేషన్ లేని, వైద్యంలో ఏ రకమైన పరిజ్ఞానం లేని ఇటువంటి వారి చేతిలో బరువు తగ్గించుకునే చికిత్స మున్ముందు ఏ రకమైన కాంప్లికేషన్స్‌కు దారితీస్తుందో మనం ఊహించుకోవచ్చు.

సాధారణంగా పైన చెప్పిన విధంగా నాన్‌మెడికల్ ట్రీట్‌మెంట్స్‌లో తగ్గే బరువు (కొవ్వు కాకుండా) కేవలం కండరాలు తగ్గడం వల్లే బరువు తగ్గుతుంది. ఇది మున్ముందు మనిషి యొక్క ఎముకలు, **(Osteoporosis)** మరియు గుండె కండరాలను **(Myocardinal damage)** డామేజ్ చేస్తుంది.

గుండెజబ్బుల చికిత్సకు కార్డియాలజిస్ట్ ఎంత అవసరమో, అధికబరువు **(Obesity)** ట్రీట్‌మెంట్‌కు బేరియాట్రిక్ ఫిజిషియన్ అంతే అవసరం అని అర్థమయిందనుకుంటాను.

**ప్రతి శుక్రవారం సాయంత్రం 5-50 ని॥లకు డాక్టరు గారి సలహాలను మాటీవి 'సంజీవిని' ప్రోగ్రాంలో చూడవచ్చు.**

CLINIC 2000
Himayathnagar : 203, Sai Datta Arcade
Besides Mitra Agencies Maruti Show Room, *Makes the difference*



**మ**గాళ్లు తెలుసుకోవలసిన విషయాల గురించి పండిట్ రవిశంకర్ కూతురు అనౌష్కా ఇలా చెబుతోంది.

* ఈ భూమ్మీద ఆడవాళ్లు చాలా ప్రత్యేకమైన ప్రాణులు. అందం, అయస్కాంతశక్తి, మార్మికత వాళ్లలో కలగలిసి వుంటాయి. స్త్రీ లోపలికి తొంగిచూడ్డం మగాళ్ళ వల్ల కాదు.
* నిజంగా తమకు మగాళ్ళ నుంచి ఏం కావాలో ఏ స్త్రీకి తెలియదు
* స్త్రీలో ఎంతో హాస్యప్రియత్వం వుంటుంది. చాలా మంది మగాళ్లు దీన్ని గుర్తించరు.
* మగాళ్ల కండలు తిరిగిన శరీరాన్ని కాదు స్త్రీ ప్రేమించేది, లోపల వున్న హృదయాన్ని. చాలామంది మగాళ్లకు ఆ హృదయమే వుండదు.

ఇలా సాగుతోంది ఈ అమ్మాయి గొడవ.

భర్మార్‌లు ఆరోజుల్లో చాలా పాపులర్..! ఈరోజులతో పోల్చుకుంటే కారుచవుక! దాని గొట్టంలో మూడు వేళ్ళ మందంతో బారూద్ (మందు) నింపేవాళ్ళు... తమతమ షికార్ అవసరాన్ని బట్టి తూటాలో / నెంబర్ ఛర్రాలో లోడ్ చేసేవారు షికారీలు!

దట్టంగా బారూద్ నింపి... అది బయట జారి పడకుండా – ఏదో పీలిక లాంటి గుడ్డముక్కనో, దళసరి కాయితం ముక్కనో గట్టిగా అదుముతూ ఇనుప సలాఖులతో కూరేవాళ్ళు గొట్టంలోకి...!

బస్! 'బందూక్ రెడీ..!' 'ఛలో జంగల్‌మే'!!

భుజం మీద బందూకులతో – డేగ కళ్ళతో పరిసరాలను చూస్తూ తిరిగే షికారీ మహానుభావులను ... అంతే తీవ్రంగా పసికట్టేవి అడవిలోని అడవి పశువులూ – పక్షులూ... వన్యప్రాణులూ...!

అడవి పందులు సాధారణంగా 'టప్... ఖుర్ర్...' – 'టప్... ఖుర్ర్ర్...' అంటూ పాదాల చప్పుడు చేస్తే – ఎలుగుబంట్లు, వాటి పాదాలతో 'చాఢ్... చూడ్...' చా....ఢ్... చూ....ఢ్' ఇలా చప్పుడు చేస్తాయి.

చిన్నచిన్న గిట్టలున్న జింకల పాదాల చప్పుడు అంతగా విన్పించకున్నా వెదురు బొంగులున్న చిక్కటి అడవుల్లో 'దడ... దడ' చప్పుళ్ళు విన్పిస్తాయి. దుప్పులూ, జింకలూ, సాంబర్లూ, ఇవన్నీ మాహోర్ అడవుల్లో పుష్కలంగా వుండేవి... మనుషుల అలికిడి అయిందంటే చాలు.. పిచ్చెక్కినట్టు పారిపోయేవి...!

పులులనూ – చిరుతలను ముందుగా అడవిలోని ఇతర జంతువులూ, కోతులూ, పక్షులూ పసిగట్టి – ఇషారా చేస్తాయి...

పులులొస్తున్నాయి.. హుష్షా...ర్...! పారిపొండహో' అన్నది ఆ 'ఇషారా'...

కోతులు తన మామూలు ఖిచ్... ఖిచ్ భాష పక్కన కట్టిపడేసి... పిచ్చెక్కినట్టు ఎగురుతూ చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తాయి...

ముందే కోతి... అందులోనూ నిషా చేసింది... ఆ తర్వాత 'కానిచోట' ఎవరో 'చురుక్కు'మని 'చురకా' అంటిస్తే – అది 'ఏదో పైత్యపు చేష్టలు' చేస్తుందీ అని అంటారు పెద్దలు..

ఠీవిగా, అడుగులో అడుగేస్తూ వచ్చే పెద్దపులిని – దాని ప్రత్యేకమైన ఒక తీరు వాసనతో పసికడ్తాయి కోతులు...

దూరం నుంచే గుర్తించి గోల ప్రారంభిస్తాయి... అది మరీ కోతిగోల...! చెట్టుకొమ్మల్ని గట్టిగా పట్టి, ఊపుతూ 'ఖ్యా...క్' .. ఖ్యాక్... 'ఖిటిక్'... 'ఖ్యా...క్' అని అరుస్తాయి...

''అరే! పాగల్! చెప్తే మీక్కాదా పిచ్చోళ్ళారా!... పులి...! పులి వస్తున్నదిరోయ్ పారిపోండి...'' అన్న ఆక్రందనతోపాటు 'వార్నింగ్' ఇస్తాయి కోతులు...

నెమళ్ళు... హడావుడిగా పైకి ఎగిరిపోతూ 'కో...' ... 'కో...' అని మిగతా వన్య మిత్రులను 'జాగరూకులుగా వుండంర్రోయ్' ... 'ఖోడా వుంది... పారిపోండి' అనే ఇషారాలు చేస్తాయి.

తీతువు పిట్ట – స్పీడు పెంచి 'టిట్యూం...వ్'... 'టిట్యూం...వ్' అని అరుస్తూ 'యమవేగం'తో పారిపోతుంది... 'ఇవన్నీ అడవిలోని వేగులవారి సూచనలు''

కాసేపు ఈ వేగుల వారి సిఐడి పనులకు తల పంకించి... 'పులి'గారు ''హుఁ! కోడ్ భాషా...?! చేసుకోండి మీక్కావల్సినన్ని ఇషారాలు! హూ కేర్స్?'' అన్నట్టు అటూయిటూ సునిశితంగా చూసి ఓ మంచి చోటు చూసి చతికిలపడ్డారు...

ఆకుల పొదల్లో, గడ్డిలో, కలిసిపోయినట్టే 'ఏకరూపు'లైపోతారు 'జంగల్ కా రాజా' పులి రాజు గారు...!

వారి ఉనికి తెలియని అడవిలో ఇతరత్రా – అడవి జంతువుల విన్యాసం సాగిపోతూ వుంటుంది...

దుప్పి .. 'క్యె..క్' ...'క్యె..క్'... 'క్యో...క్'... 'క్యో..క్' అనీ –

చుక్కల జింకలు .. 'కొహర్' 'కొహ..ర్' ... అనీ –
గడ్డి జింకలు 'ఖ్యా...ర్' .... 'ఖ్యా...ర్' అనీ –
నీల్‌గాయ్ ... 'భ్యంక్...' 'భ్యంక్...' అనీ –
ముళ్ళపంది ... 'పుస్స్...స్స్...' – 'పుస్స్...స్' అనీ –

ముంగుసలు పాముల్లాగే 'పుస్' అని పూత్కారాలూ - ఛీత్కారాలూ చేస్తూ వుంటాయి... అడవిలో - అడవి జంతువులది కూడా, ఎవరి దునియా వారిదే...!

మాహోర్ అడవుల్లో, చుట్టుపక్కలా ఎన్నో తటాకాలు...!

ప్రతినిత్యం ఉదయం - సాయంత్రం వందల సంఖ్యలో రకరకాల బాతులూ, అడవి బాతులూ 'క్వాక్' ... 'క్వా...క్' అంటూ నీళ్ళల్లో మునుగుతూ, తేలుతూ - పసందుగా దాగుడు మూతలు ఆడుతూ వుండేవి...

అడవుల్లోకి వెళ్ళకుండా - కేవలం మా 'హవేలీ' వెనుక తోటల్లో తచ్చాడుతేనే చాలు ...రకరకాల పక్షులు 'గానసభ' సాగిస్తూ దర్శనమిచ్చేవి...

అడవుల్లోకి వెళ్ళకుండా - కేవలం
మా 'హవేలీ' వెనుక తోటల్లో
తచ్చాడుతేనే చాలు ...
రకరకాల పక్షులు 'గానసభ'
సాగిస్తూ దర్శనమిచ్చేవి...

'హరెల్' (గ్రీన్ పిజన్.... పొల్కలు) కాస్తంత పావురాల్లాగే కన్పిస్తాయి... పావురాలు రకరకాల రంగుల్లో 'గుటర్... గూం..' - గుటర్...గూం' అంటూ గుంపులు గుంపులుగా మా హవేలీలోని మర్రిచెట్టుపై లొల్లిపెడ్తూ తిరిగేవి.. కొన్ని గుంపులుగా 'కమానుల' సందుల్లో - కిటికీపై సజ్జాల్లో ప్రణయారాధన చేస్తూ వుంటే ... కొన్ని వేదాంతుల్లా... 'జానేదో సార్...! ఏం చేస్తాం మరి...!' అన్నట్టు ముక్కును, తలుపు చెక్కలకేసి రాస్తూ, శుభ్రం చేసుకుంటూ విరక్తి ప్రదర్శించేవి...

'హరెల్' ఆకుపచ్చటి అందమైన పక్షి...! చిలుకలు చిక్కటి ఆకుపచ్చ రంగుతో నిగనిగలాడిపోతే, హరెల్ కాస్తంత లేతాకుపచ్చ ఛాయతో - పొట్ట భాగంలో 'బూడిద - తెలుపు' రంగుతో, తన ప్రత్యేకతతో, కొట్టొచ్చినట్టు కన్పించేవి... కాదు... కాదు... కన్పించేవి కావు...!

'అదేమిటీ? కన్పిస్తాయీ... కన్పించవూ.. అంటున్నారు...! ఏమిటీ కథ' అనుకుంటున్నారు కదూ!

హరెల్ ప్రత్యేకత అది! అవి ఎప్పుడూ నేలపై కూర్చుండవు... అలాగే అవి నీళ్ళు తాగుతుండగా కూడా ఎప్పుడూ చూడలేదు... వాటి భోజనం కేవలం రసాలూరు పండ్లు...! మర్రిచెట్టు ఎర్రటి పండ్లతో నవనవలాడుతున్నప్పుడు గుంపులు గుంపులుగా వచ్చి చేరతాయి ఈ 'పొల్కలు'..

మర్రిపండ్లు, రాగి పండ్లు, విప్పపండ్లు బాగా ఇష్టంగా మెక్కుతాయి.. అందులోనూ వాటి అత్యంత ఇష్టమైన భోజనం అంటే మర్రిపండ్లు. ఒక ఆకు చాటునుంచి ఇంకొక ఆకు చాటుకు ఎంతవేగంగా కదిలిపోతాయంటే - తుపాకి గురిచూసి ట్రిగ్గర్ నొక్కేలోపల ఆకుల్లో తిరుగుతూ మాయమైపోతుంది. మెల్లగా కదిలే మర్రి ఆకుల్ని చూసి షికారీ మాటిమాటికి నొసట పట్టిన చెమట తుడుస్తూ 'ఎంతసేపూ? నీ మెక్కుడూ?' అని అసహనాన్ని ప్రదర్శించే క్షణాలు ఎన్నో... ఎన్నెన్నో...!

ఒకసారి కడుపారా భోజనం ఆరగించాక అది పొట్టను కొమ్మకు ఆనించి చిన్న కునుకు తీస్తుంది... సరిగ్గా ఇదే క్షణంకోసం షికారీలు కాచుకొని వుంటారు.

ఇంతకూ - కడుపునిండా 'విందుభోజనం' ఆరగించి, హాయిగా పగటిపూట కునుకుతీసేవేళ 'ఢాం' అని తుపాకి పేల్చి... 'వేట చేశానోచ్..!' అని వీపు తట్టుకోవడంలో గొప్పేమిటీ?

అలాగే 40-50 పక్షుల మంద వున్న కొమ్మవైపు 12 బోర్ తుపాకీతో 4, 6 లేదా 8 నెంబర్ కార్తూస్‌తో ఫైర్ చేస్తే అది 'స్పోర్ట్స్‌మన్‌షిప్' ఎలా అవుతుంది.

పడుకున్న హరెల్‌ను లేపి 'లే...లే...లే..' అని పాటపాడి, పారద్రోలి, అప్పుడు గురిచూసి కొట్టడం అంటే నిజమైన షికార్...!

ఆమాటకొస్తే - ఏ మచాన్ మీదో నక్కి 'తన తిప్పలు తాను పడ్తూ షికార్ చేసి ఆ జంతువును హాయిగా లాగిస్తున్న పులిని కూడా 'కమాన్...! అయిందా భోజనం..! ఓ.కె. ఇటు తిరుగు' అని తట్టి లేపి షికార్ చేస్తే ఎలా వుంటుందీ? అని అడిగే 'బఢుద్దాయిలూ' లేరనా?

అయ్యా... పులి వేటకూ.. పిట్టల వేటకు -

# మీ దంత సమస్యలు - సమాధానాలు



## ఆధునిక దంత వైద్యం

డా॥ పి.వి. పార్థసారథి,

M.D.S.,F.A.A.C.D. (USA)

కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్టు

**వనజ** **తిరుపతి**

నా వయస్సు 22 సంవత్సరాలు. నేను నవ్వినపుడు చిగుర్లు ఎక్కువగా కనిపిస్తాయి. పళ్ళు కొద్దిగా చిన్నవిగా వున్నట్లు వుంటాయి. చాలా మంది డాక్టర్లకు చూపించాను. ఏమి చేయలేమన్నారు. నవ్వలేకపోతున్నాను. సలహా ఇవ్వండి.

ఒకప్పుడు అందనిద్రాక్ష పండులాగుండే కాస్మొటిక్ దంత వైద్యం అన్ని వర్గాల వారికి అందుబాటులోకి రావడంతో డాక్టర్లు ఎన్నో అద్భుతాలు చేయగల్గుతున్నారు. నవ్వినప్పుడు వికారంగా కనిపించే చిగుర్లు చాలా మందిలో ఇబ్బంది పెట్టే సమస్యే. దీనితో చాలా మంది నవ్వడం



చికిత్సకు ముందు



చికిత్స తరువాత చక్కటి చిరునవ్వు

మానేస్తుంటారు. నవ్వినా చేతిని అడ్డం పెట్టుకునో, ముఖం దాచుకొనే నవ్వుతుంటారు. ఈ సమస్యను సరి చేయ టానికి ఆధునిక దంతవైద్యంలో 'క్రౌన్‌లెన్తనింగ్' అనే ప్రక్రియ ద్వారా సులభంగా సాధ్యమవు తుంది. ఈ చికిత్స ఒక్కరోజులో పూర్తవుతుంది. మనకు కనిపించే పంటి భాగం, చిగురు మందం చూసుకుని ముందుగా తయారు చేసుకున్న లెక్కల ప్రకారం అదనంగా ఉన్న చిగుర్లను తీసేస్తారు. దీనివల్ల పళ్ళకు ఎటువంటి దెబ్బ తగలదు. పళ్ళు బలహీనపడవు. ఈ ప్రక్రియలో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవు. ఈ చికిత్స అన్ని వయసుల వారు చేసుకోవచ్చు. క్రింది యిచ్చిన మొదటి ఫోటోలో చికిత్సకు ముందు నవ్వినప్పుడు కనిపించే మందమైన చిగుర్లను చూడవచ్చు. తరువాత ఫోటోలో చికిత్స తరువాత వచ్చే చక్కటి చిరునవ్వును చూడండి. కాబట్టి నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. వెంటనే స్పెషలిస్టును సంప్రదించండి.

**అమల** **కోడూరు**

నా వయస్సు 23 సంవత్సరాలు. పళ్ళు ఎత్తుగా వున్నాయి. క్లిప్పులు వేయించుకుందామని డాక్టరుని కలిస్తే రెండు పళ్ళు తీసేసి క్లిప్పు వేస్తామన్నారు. భయమేసి పోలేదు. పళ్ళు పీకకుండా క్లిప్పులు వేయలేరా? ఎత్తుపళ్ళు తగ్గించదానికి ఎంత కాలం పడుతుంది? ఏ వయస్సు వరకు వేసుకోవచ్చు?

ఎత్తుగా వున్న లేదా ఎగుడుదిగుడుగా ఉన్న పళ్ళను చక్కటి వరుసలో వుంచి చూడచక్కగా ముఖాన్ని సరిదిద్దే శాస్త్రీయమైన పద్దతే క్లిప్పింగ్. ఎత్తుపళ్ళు రావడం వంశ పారంపర్యంగా తల్లిదండ్రుల నుంచి గాని లేదా నోటిలో వేళ్ళు పెట్టుకోవడం, పెదాలు కొరకడం, నోటితో గాలి పీల్చడం దురలవాట్ల వంటి మరెన్నో కారణాలున్నాయి. క్లిప్పులు వేయాల్సిన ప్రతి ఒక్కరికి పళ్ళు పీకాల్సిన అవసరం లేదు. ఎవరికైతే పళ్ళు ఎత్తు తగ్గించదానికి కావాల్సినంత స్థలం అందుబాటులో లేదో వారికి మత్రమే పళ్ళు తీయాల్సిన అవసరం వుంది. కేసును పూర్తిగా అధ్యయనం చేసి కంప్యూటర్ అనాలసిస్ చేసిన తరువాత తప్పదు అనుకున్నప్పుడు మాత్రమే దంత వైద్యుడు పంటిని తీస్తాడు. ఈ విధంగా శాస్త్రీయ పద్ధతిలో చికిత్స జరగదం వల్ల భవిష్యత్తులో ఎటువంటి సమస్య రాదు. చికిత్స తరువాత ఖాళీ సందు కనిపించదు. క్లిప్పు వేసుకోవడానికి వయస్సు అడ్డం కాదు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే జాగ్రత్త పడటం మంచిది. అంటే మూడు సంవత్సరాల వయస్సు నుంచి ప్రతి 6 నెలలకోసారి స్పెషలిస్టుకు చూపి స్తుండాలి. డాక్టరు ఎప్పుడు అవసర మని చెబితే అప్పుడు చికిత్స మొదలు పెట్టాలి. క్లిప్పులు చిన్న వయస్సు వారికి మాత్రమేనని చెప్పడం పాత పద్ధతి. ప్రస్తుతం అందు బాటులో వున్న ఆధునికి చికిత్స విధానంతో చిగుర్లు, పళ్ళు గనక బలంగా వుంటే ఏ వయస్సులో వారైనా (50 సం॥రాల వరకు) కూడా క్లిప్పుల ద్వారా అద్భుత ఫలితాలను పొందవచ్చు. క్లిప్పుల చికిత్సకు అయ్యే కాలం కేసును బట్టి 6 నెలల నుంచి సంవత్సరం వరకు కూడా ఉంటుంది.

పార్ధ దంత వైద్యశాల
& రీసర్చి సెంటర్
600/44/77, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.
ఫోన్: 0877-2250555, 2250105

నక్కకూ, నాగలోకానికీ వున్నంత తేడా! పోనీ...! ఇలా ఊహించండి... ఏ మహానగరంలోనైనా – 5-6 అల్సేషియన్లు, పులుల్లా, ఆవురావురుమంటూ తిరుగుతున్న బంగాళా తలుపుల్లోంచి వ్రేలుపెట్టి... 'టామీ'... 'టైగర్...' 'బూఝో'... 'ఇటూ ... ఇటూ... రండ్రి... కమాన్' అని పలకరించి చూడండి...! చాలు...! మీరెంత 'హరెల్'ల గుంపు ఆకాశవీధిలో చేసే విహారం కూడా చాలా చిత్రంగా వుంటుంది. కొంగలూ, గబ్బిలాలూ, బాతులూ ఎగిరినట్టుగా అవి 'వి' ఆకారంలోగాని, గుంపుల్లో కాని పయనించవు...

అర్జంటుగా వదిలిన అర్జునుడి బాణంలా... సరళ రేఖలో – ఏదో అత్యవసరమైన పనిమీద పోతున్నట్టు వేగంగా, ఏకచిత్తంగా ఎగిరిపోతాయి. 'హాయ్...! ఎటూ? ఏమిటీ విశేషం...!' అన్నట్టు అటు చూడవు...! ఇటు తిరగవు...! ముక్కుకు సూటిగా పయనమైపోతాయి...!

ఎంత ముక్కుసూటి జీవి అయినా షికారీకి అదేం పట్టదుగా...!

షికారి కోరుకునేది ఫటాఫట్ షికార్..! పసందైన షికార్..!!

చేతిలో వెదురు బెత్తాన్ని గాల్లో ఊపితే 'సర్ర్..ర్' అంటూ వచ్చే చప్పుడుతో అవి వేగంగా కదిలిపోతాయి... ఇక్కడ, రసిక పాఠకులు ఒక విషయం జ్ఞాపకం వుంచుకోవాలి... పక్షుల్లో ఎంతో అందంగా గొంతువిప్పి గానం చేసే జాతులున్నాయి... కాని 'హరెల్' పిలుపు అందమైన ఈలలా, అలనాటి కృష్ణుడి వేణునాదంలా ఎంతో మనోహరంగా వుంటుంది.

గుబురుగా పెరిగిన ఆకుపచ్చటి ఆకుల్లో 'సర్ర్..ర్' అని వేగంగా కదిలే అందమైన, ముద్దొచ్చే హరెల్ ఉండుండి మెడ సుతారంగా తిప్పి ఓ క్షణం చూపరులను కట్టిపడేస్తుంది... నిజంగా అది 'షూట్' చేయాలంటే తుపాకి వద్దు... కెమెరా కావాలి... అన్పిస్తుంది..!

ముందుగా 1-2 హరెల్ పక్షులు – ఎర్రటి పండ్లతో నిండిపోయి సుతారంగా నిలబడ్డ మర్రి చెట్టు మీద వ్రాలి, ఆకుల్లో దాగిపోతాయి... ఒకటి రెండు మర్రి పండ్లు రుచిచూసి .. 'బావుందోహో... రండి...!' అన్నట్టు మనోహరంగా ఈల వేస్తాయి.

బిలబిలమని 50-60 హరెల్ పక్షులు క్షణాల్లో చిన్న విమానం టేకాఫ్ చేస్తున్నంత చప్పుడు చేస్తూ చెట్టుమీద వాలిపోతాయి... ఆ ఈలనే దాని ప్రాణం తీస్తుంది... షికారీ చెవులకు ఆ ఈల ఎంతో పరిచయమైంది..!

'హరెల్' ఎప్పుడూ చెట్లమీద లేకపోతే గాలిలో విన్యాసం చేస్తూ సరళ రేఖలో ఎగిరిపోయే అరుదైన లక్షణం వున్న పక్షి... అందుకే – వేటగాళ్ళు దాన్ని కొట్టాక, కింద నేలపై పడనీయరు... అలా నేలమీద పడ్డ హరెల్ మాంసం రుచిలో తేడా వస్తుంది అంటారు...

'భోజన ప్రియులు' అని అనను కాని, వివిధ 'భోజ్య' పదార్థాలవైపు నిశితంగా పరీక్షగా చూసే నిపుణులు – 'రసజ్ఞ భోజన పరీక్షకులు' అంటారు.... ''మాంసాహారంలో హరెల్ అంత రుచికరమైంది మరోటి లేదు'' అని. కేవలం రసాలూరే పండ్లను భుజించడం వల్ల హరెల్ మాంసం అంత రుచికరంగా వుంటుందా అన్న ప్రశ్నకు నా దగ్గర ఇదబద్ధమైన జవాబు లేదు కాని, ఒకటి మటుకు నిజం...! హరెల్ స్వయంగా పక్కా శాకాహారమే కాదు... కేవలం 'ఫలాహారీ' పక్షి..!

ఇప్పుడన్పిస్తుంది... రైఫిల్స్.... తూటాలకన్నా – కెమెరాలతో షూట్ చేస్తే ఇంకా బావుంటుందీ అని! ''యస్! వ్వై నాట్ టు షూట్ దెమ్ విత్ ఏ క్యామెరా అండ్ విత్ లవ్!'' అప్పుడు అవి కూడా నవ్వి ఉంటాయి... కాబోలు...! ''యస్...! కమాన్...! షూట్ అజ్...!'' అని!!

ఒకసారి మా హవేలీలో కవితాగోష్టి జరుగుతున్నప్పుడు హాస్యంగా నేను అన్నాను – ''శాకాహారి మిత్రులకు ముఖ్యంగా చెప్పే విషయం ఏమిటంటే హరెల్ ఉపవాస దీక్ష చేసేవాళ్ళు అనువైన ఆహారం కావచ్చు... అది స్వయంగా 'ఫలాహారం' చేసే పక్షి... అంతేకాదు – దాన్ని నీళ్ళు తాగుతుండగా ఇంతవరకు ఎవ్వరూ చూడలేదు కాబట్టి హరెల్ నిర్జలా ఏకాదశిక్కూడా పనికివస్తుందేమో గమనించండి'' అని...!

నేను నా వించెస్టర్ 0.22 రైఫిల్‌తో ఎన్నో హరెల్‌ల షికార్ చేసి ఎందరో భోజనప్రియులకు కానుకగా ఇచ్చాను... ప్రత్యేకంగా చెట్లమీదే నివసించే ఈ హరెల్ పక్షులు నేలతల్లిని ఎందుకు ప్రేమించవో నాకింతవరకు అర్థం కాలేదు...

0.22 రైఫిల్ కాకుండా, మరి ఏ ఇతర మంచి కంపెనీల 0.22 'ఎయిర్ రైఫిల్'తోనూ హరెల్‌నూ ఇతర పక్షులను వేటాడవచ్చు... కొన్ని వందల పక్షుల షికార్ చేసిన మేటి షికారీలు కూడా నా మాటతో తప్పకుండా ఏకీభవిస్తారనే భావిస్తాను... అదేమిటంటే – తుపాకిలోని తూటాలో ఛర్రాలకు బలి అయిన హరెల్ వెంటనే చెట్టుమీది నుంచి నేల రాలదు... దెబ్బ తగిలిన వెంటనే నేలకొరగక, చాలా సేపు కొమ్మమీదే తలక్రిందులై వుంటుంది... కొమ్మ మీద దాని పట్టు చాలా గట్టిది... ప్రాణం పోయినా దాని 'పట్టు'వల్ల ఎంతోసేపు అది చెట్టు కొమ్మనంటుకునే వుంటుంది...

తరచుగా షికారియే దాన్ని నేలకొరగనీయకుండా అందుకుంటాడు... అర్థాంతరంగానే...!

సుదీర్ఘమైన నా అలనాటి షికారీ జీవితంలో నేను గమనించిన సత్యాలెన్నో వున్నాయి...

ఫలానా వాళ్ళ ఆవును పులి చంపిందనో.. మేకను చిరుతపులి ఎత్తుకెళ్ళిందనో... ప్రతిరోజూ మా హవేలీకి వార్తలు మోసుకొచ్చేవాళ్ళు...! మాది చాలా పెద్ద జాగీరు...! చుట్టూ దట్టమైన అడవి..! మధ్యమధ్య పొదలున్న చిట్టడవులూ, లోయలూ, ఎన్నో తటాకాలూ, చెరువులూ వుండేవి... పోడు భూములు సాగుచేసుకునే వారి నుంచి మా స్వంత వేల ఎకరాల భూమిలోనూ వ్యవసాయం సాగేది...

పంట చేతికొచ్చే సమయంలో రకరకాల జంతువులతో బెడద వచ్చేది... వేరుసెనక్కాయల పొలాలన్నీ 'అడవి పందులు' దున్నిపడేసేవి...! చిగురాకులూ, ధాన్యం 'రుచి' చూడ్డానికి దుప్పులూ, లేళ్ళూ మందలు మందలుగా పొలాల చుట్టూ 'అడ్డా' పెట్టి వుండేవి...

పిక్నిక్ స్పాట్ దగ్గర – తినుబండారాల బండి వున్నట్టుండేవి వాటి రికానా...! చిరుతకు గంటకు 110 కిలోమీటర్ల వేగంతో 350 మీటర్లకు పైగా ఏకధాటిగా పరుగెత్తి తన తిండి వెతుక్కునే పని తప్పేది...! పులి రాజు గారికి కూర్చున్నచోటే '5 స్టార్ హోటల్లోని' పసందైన వంటకాల్లా.. లేదా 'జస్ట్ ఫర్ ఏ ఛేంజ్'లా ఢాబాలో పంజాబీ వెరైటీ భోజనంలా అన్నీ దగ్గరే – పంజా దూరంలో అందేవి...! వారు చేయవలసిందంతా 'నీళ్ళ అడ్డా' దగ్గర చతికిలబడి వుండడమే!

అడవి జంతువులు చాలా కచ్చితంగా 'సమయాన్ని' పాటిస్తాయి... అవి నీళ్ళున్నచోట కచ్చితమైన సమయానికే వచ్చి నీళ్ళు తాగి వెళ్తాయి.. గాలి ప్రవహించే దిశ విరుద్ధంగా వున్నప్పుడు అవి వెనకనుంచి వచ్చే చిరుతనూ, పులినీ గమనించలేవు... అథవా – వాటి తీక్షణమైన గంధం (వాసన) పసికట్టితే... చెంగెంగున ఎగిరిపోయి, క్షణంలో చెల్లాచెదురైపోయి, ఏ మూలో నక్కిపోతాయి...

'అనవసరంగా తొందరపడ్డాను... హు..! జానేదో...! సెకండ్ అటెంప్ట్...!' అనుకొని పులి నెత్తి కొట్టుకోవాల్సిందే..!

పొలాల్లో లేత గింజలకోసం జింకలూ, దుప్పులూ, వాటి లేతమాంసం కోసం చిరుతలూ, పులులూ ... ఒకదానికోసం మరోటి 'చిన్న చేపా ... పెద్ద చేపా'లా సాగుతూ వస్తున్నది 'అరణ్యన్యాయం' ... కాని, కడుపునిండా తిని, జస్ట్ ఫర్ ఫన్ అని జింకల్నీ, దుప్పుల్నీ... / గోళ్ళకోసమో, చర్మం కోసమో... చిరుతలనూ, పులులనూ.. అలనాడు షికార్ చేశారు....! ఈనాడు దొంగతనంగా చేస్తున్నారు...! పర్యావరణం బెంబేలెత్తిపోయేవిధంగా...!!

ఇప్పుడన్పిస్తుంది... రైఫిల్స్.... తూటాలకన్నా – కెమెరాలతో షూట్ చేస్తే ఇంకా బావుంటుందీ అని! ''యస్! వ్వై నాట్ టు షూట్ దెమ్ విత్ ఏ క్యామెరా అండ్ విత్ లవ్!'' అప్పుడు అవి కూడా నవ్వి ఉంటాయి... కాబోలు...! ''యస్...! కమాన్...! షూట్ అజ్...!'' అని!!

– డా. జె.పి.వైద్య